# వచ్చేది బీఆర్ఎస్ సర్కారే..

- కంటోన్మెంట్‌లో లాస్యకు 50 వేల మెజార్టీ ఖాయం
- బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన వికాస్ మంచ్
- విపక్షాల తీరుపై మండిపడిన మంత్రి తలసాని
- బూత్ లెవల్ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేసిన మంత్రి..




కంటోన్మెంట్ నియోజకవర్గ బూత్ లెవల్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్, నవంబర్ 16: కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరి దీవెనలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందితకు 50 వేల మెజార్టీ ఖాయమని కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికల బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ ప్రజలే బీఆర్ఎస్‌కు బాసులని, ఢిల్లీ పార్టీలతో ఒరిగేదేమీ లేదన్నారు. ఈ మేరకు గురువారం బాలంరాయిలోని క్లాసిక్ గార్డెన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత ఆధ్వర్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ బూత్ స్థాయి ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి తలసానితో పాటు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్ శ్రీనివాస్‌లు హాజరయ్యారు. మొదటగా దివంగత ఎమ్మెల్యే సాయన్న చిత్రపటానికి మంత్రి తలసాని నివాళులర్పించారు. అనంతరం మంత్రి సమక్షంలో గులాబీ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవేందర్, బీజేపీ నేత రుక్మయ్య, సామాజిక కార్యకర్త తెలుకుంట సతీష్ గుప్తా, ఎంఐఎం నుంచి వాహబ్, అజ్జు, ముక్రం తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి తలసాని వాళ్లందరికీ గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ పార్టీలో చేరిన నేతలందరికీ సముచిత ప్రాధాన్యం ఉంటుందని భరోసా ఇచ్చారు. బూత్ స్థాయి నేతలు ప్రతి ఇంటికీ తిరిగి సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి వివరించాలని సూచించారు. లాస్య నందితను సొంత బిడ్డలా భావించి ప్రతి ఒక్కరు ఆమె గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఇక నుంచి ప్రచారం మరింత ఉధృతంగా సాగుతుందన్నారు. ప్రతి వార్డులో కనీసం వెయ్యిమందితో పాదయాత్ర నిర్వహించాలని, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో కంటోన్మెంట్‌లో దివంగత ఎమ్మెల్యే సాయన్న ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తుచేశారు. కంటోన్మెంట్‌లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పట్టాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, గెలిచేది లాస్య నందితనేనని మంత్రి తలసాని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ అభివృద్ధి బాధ్యత తనదేనని, సీఎం కేసీఆర్ తెచ్చినన్ని పథకాలు మరే ప్రభుత్వం కూడా తీసుకురాలేదన్నారు. రూ. 1050 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను సర్కారు అధికారంలోకి రాగానే రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేరుస్తామని, రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా.. ఇంటింటికీ ధీమాను తీసుకొచ్చినట్లు చెప్పారు. కంటోన్మెంట్‌లో కాంగ్రెస్, బీజేపీలకు క్యాడర్ లేదని, ఉన్నదంతా బీఆర్ఎస్ క్యాడరేనని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో బీజేపీ కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడన్నారు. ఈ నెల 21న కంటోన్మెంట్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ రోడ్ షో ఉంటుందని, ఈ నెల 25న పరేడ్ మైదానంలో సీఎం కేసీఆర్ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోకనాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, నేతలు టీఎన్ శ్రీనివాస్, ముప్పిడి గోపాల్‌తో సహా పలు వార్డుల అధ్యక్షులు, ఆలయ కమిటీల సభ్యులు, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, యువ నాయకులు, మహిళా నేతలు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా: లాస్య నందిత

ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత హామీ ఇచ్చారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని నియోజకవర్గ ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి కాపాడుకుంటే, నియోజకవర్గ ప్రజలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని చెప్పారు.

## సూత్ర ప్రదర్శన షురూ..

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖ డిజైనర్లు రూపొందించిన వస్త్రాలు, ఆభరణాలు, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులతో బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణా హోటల్‌లో సూత్ర ఎగ్జిబిషన్ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విభిన్నమైన డిజన్ల ఆభరణాలు, దుస్తులతో మోడల్స్ సందడి చేశారు.

*– బంజారాహిల్స్, నవంబర్ 16*



## కాంగ్రెస్‌కు షాక్

### బీఆర్ఎస్‌లో చేరిన గొల్యాల రాజు



బంజారాహిల్స్, నవంబర్ 16: ఖైరతాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. బంజారాహిల్స్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్యాల రాజు ఆ పార్టీకి రాజీనామా చేసి ఖైరతాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ సమక్షంలో పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, అక్కడ భవిష్యత్తు ఉండదనే ఉద్దేశంతో బీఆర్ఎస్‌లో చేరామని గొల్యాల రాజు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ కవితారెడ్డి, జలాలుద్దీన్, ప్రభాకర్‌రెడ్డి, డానియల్, మోయిజ్, మ హేందర్ సింగ్, స్వామి, జైకిరణ్, నాగులు, సురేష్, జై పాల్గొన్నారు.


**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
**సరూర్‌నగర్ సర్కిల్-5** GHMC

**NIT No. 18/EE5/SRNR/GHMC/2023-24, తేది: 16-11-2023**

**పని పేరు:** ''DRC సెంటర్‌కు అరేంజ్‌మెంట్ల పని'' (1) నెం. కొరకు. **అంచనా మొత్తం: రూ. 49.20 లక్షలు. బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం:** 18-11-2023న ఉ|| 11.30 గం. **అధికారి పేరు & చిరునామా, సెల్ నెం:** శ్రీ కె.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC, మొబైల్: 9989930602. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్: **http://www.eprocurement.telangana.gov.in/**లో చూడవచ్చును.

DIPR RO.No. 8328-PP/CL/ADVT/1/2023-24, Dt: 16-11-2023 సం/- **ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC.**



**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**వేలం కోసం బహిరంగ ప్రకటన**
**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/ హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది : **27 నవంబర్ 2023**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ ఖాతా నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | హబ్సిగూడ | సంక నాగమణి | XXXXXXXXXX0402 | 87411 | 20-ఏప్రిల్-23 | 26.000 | 25.200 |
| 2 | తార్నాక | మహమ్మద్ అబ్దుల్ సత్తార్ జియా | XXXXXXXXXX5287 | 210133 | 10-అక్టోబర్-23 | 63.900 | 51.000 |
| 3 | శ్రీనగర్ కాలనీ హైదరాబాద్ | విగదురు ప్రవీణ్‌కుమార్ | XXXXXXXXXX0098 | 84346 | 20-సెప్టెంబర్-23 | 22.400 | 21.500 |
| 4 | శంషాబాద్ HYD | కావలి పవన్ కుమార్ | XXXXXXXXXX3147 | 105999 | 25-అక్టోబర్-23 | 29.300 | 28.600 |
| 5 | నిజామాబాద్ HYD TG | యస్. హిమబిందు | XXXXXXXXXX5455 | 35831 | 25-అక్టోబర్-23 | 18.900 | 14.600 |
| 6 | హబ్సిగూడ | సంక నాగమణి | XXXXXXXXXX1560 | 114205 | 20-ఏప్రిల్-23 | 43.100 | 41.000 |
| 7 | మాదాపూర్ HYD | ప్రగల్లపాటి సహజ | XXXXXXXXXX4242 | 123668 | 25-అక్టోబర్-23 | 33.000 | 32.300 |
| 8 | మల్కాజ్‌గిరి,HYD | వండ్ల రాధశ్రీ | XXXXXXXXXX4875 | 296590 | 10-అక్టోబర్-23 | 77.800 | 73.500 |
| 9 | కూకట్‌పల్లి, HYD | కావ్య కల్ల | XXXXXXXXXX6064 | 354330 | 10-అక్టోబర్-23 | 105.700 | 89.900 |
| 10 | మధిర, TG | పల్లపోతు మాధవి | XXXXXXXXXX6155 | 45945 | 20-సెప్టెంబర్-23 | 15.350 | 13.550 |
| 11 | కూకట్‌పల్లి, HYD | అల్లు పద్మావతి | XXXXXXXXXX6470 | 893488 | 05-సెప్టెంబర్-23 | 277.600 | 236.700 |
| 12 | రోడ్ నం.2, బంజార్ హిల్స్, HYD | బొను చంద్రశేఖర్‌రావు | XXXXXXXXXX4497 | 32517 | 25-ఆగస్టు-23 | 9.400 | 8.800 |
| 13 | మెహిదీపట్నం,HYD | అబిషేక్ అగర్వాల్ | XXXXXXXXXX5165 | 416152 | 10-అక్టోబర్-23 | 114.800 | 110.500 |
| 14 | కూకట్‌పల్లి, HYD | అవిర్నేని హరిబాబు | XXXXXXXXXX8874 | 151633 | 28-ఫిబ్రవరి-23 | 36.000 | 33.600 |
| 15 | మోతినగర్, HYD | కార్తికేయన్ | XXXXXXXXXX0389 | 60402 | 29-సెప్టెంబర్-23 | 16.000 | 15.700 |
| 16 | శంషాబాద్, HYD | బ్యాగరి యాదగిరి | XXXXXXXXXX2249 | 162430 | 10-అక్టోబర్-23 | 50.700 | 43.600 |
| 17 | సంజీవరెడ్డి నగర్, HYD | కల్దరి మల్లేశ్వర రావు | XXXXXXXXXX6258 | 28072 | 30-సెప్టెంబర్-23 | 9.800 | 9.600 |
| 18 | హిమాయత్‌నగర్,HYD | వంటారం వెంకట ఈశ్వర నరహరి | XXXXXXXXXX2937 | 135216 | 10-అక్టోబర్-23 | 40.400 | 39.500 |
| 19 | గాయత్రీనగర్,HYD,TG | గడ్డల సైదులు | XXXXXXXXXX4464 | 47203 | 20-సెప్టెంబర్-23 | 12.700 | 11.700 |
| 20 | కుత్బుల్లాపూర్, HYD | గడ్డల సైదులు | XXXXXXXXXX9322 | 36442 | 30-సెప్టెంబర్-23 | 10.900 | 10.400 |
| 21 | కూకట్‌పల్లి, HYD | కామేశ్వరరావు కృష్ణంశెట్టి | XXXXXXXXXX7990 | 189819 | 10-అక్టోబర్-23 | 59.300 | 49.500 |
| 22 | మల్కాజ్‌గిరి, HYD | తోటపల్లి దక్షిణా మూర్తి | XXXXXXXXXX3849 | 154000 | 28-అక్టోబర్-23 | 56.800 | 48.300 |
| 23 | మణికొండ TG | టి. అమర్‌సింగ్ | XXXXXXXXXX3051 | 110733 | 10-అక్టోబర్-23 | 29.200 | 27.800 |
| 24 | కొండాపూర్,HYD TG | అబిషేక్ నక్క | XXXXXXXXXX2549 | 36459 | 29-సెప్టెంబర్-23 | 17.500 | 17.200 |
| 25 | హైదరాబాద్ | సిబ కుమార్ బెహెర | XXXXXXXXXX8098 | 79618 | 10-అక్టోబర్-23 | 22.800 | 21.500 |
| 26 | మణికొండ TG | దాసరి చేతన్ | XXXXXXXXXX1923 | 128925 | 05-సెప్టెంబర్-23 | 40.000 | 37.200 |
| 27 | కూకట్‌పల్లి, HYD | పగొలు సుకుమార్ | XXXXXXXXXX6548 | 231378 | 10-అక్టోబర్-23 | 65.100 | 58.800 |
| 28 | నిజాంపేట్, HYD TG | చామల ప్రియాంక | XXXXXXXXXX0510 | 244751 | 28-ఆగస్టు-23 | 81.500 | 68.400 |
| 29 | చందానగర్, HYD | శ్రీకాంత్ మామిడాల | XXXXXXXXXX4135 | 128376 | 10-అక్టోబర్-23 | 39.300 | 38.600 |
| 30 | రోడ్ నం.2,బంజారా హిల్స్, హైదరాబాద్ | బత్తుల వెంకటేశ్వర్లు | XXXXXXXXXX4175 | 82307 | 10-అక్టోబర్-23 | 24.400 | 23.400 |
| 31 | శంకర్‌పల్లి TG | డి. మచ్చేందర్ | XXXXXXXXXX2900 | 94180 | 30-మే-23 | 20.600 | 20.150 |
| 32 | దిల్‌సుఖ్‌నగర్ HYD | షేక్ జహంగీర్ | XXXXXXXXXX8524 | 357018 | 30-మే-23 | 120.600 | 95.500 |
| 33 | మెహిదీపట్నం, HYD | సయ్యద్ అమీర్ ఫాతిమా | XXXXXXXXXX3691 | 364813 | 30-మే-23 | 109.300 | 107.000 |
| 34 | మెహిదీపట్నం, HYD | సయ్యద్ అమీర్ ఫాతిమా | XXXXXXXXXX0747 | 517929 | 30-మే-23 | 164.400 | 159.300 |
| 35 | సైనిక్‌పురి SEC TG | ప్రేమ్‌కుమార్ కొల్లా | XXXXXXXXXX0710 | 57530 | 28-జూలై-23 | 15.700 | 14.600 |
| 36 | మెహిదీపట్నం, HYD | సయ్యద్ ఏలియా ఫాతిమా | XXXXXXXXXX2926 | 126857 | 30-మే-23 | 35.400 | 34.600 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**



**తెలంగాణ గ్రామీణ బ్యాంక్**
**హైదరాబాద్ రీజినల్ ఆఫీస్-1:**
**ఇం.నం. 9-27/1, మొదటి అంతస్తు, లలిత నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060, తెలంగాణ**

**అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధన చూడండి]**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్ చేయబడిన, **తెలంగాణ గ్రామీణ బ్యాంక్,** సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **నరపురాజు హేమంత్ చంద్ర** నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి తేది: **15-11-2023** నాటికి **రూ. 27,81,127/-** మరియు భవిష్యత్ వడ్డీ & ఇతర ఛార్జీలు రాబట్టుకొనుటకు **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా''** మరియు **''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **28-12-2023న** విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. **రిజర్వు ధర: రూ. 21,45,000/- మరియు బయానా డిపాజిట్: రూ. 2,14,500/-**

**ఆస్తి షెడ్యూల్:** హైదరాబాద్, మూసారాంబాగ్ వద్దగల మునిసిపల్ నం. 16-11-511/D/371 కలిగిన ఆవరణలో నిర్మించిన 277 చ.గజాలలో 23 చ.గజాల అవిభాజ్యవాటా భూమితో సహా 550 చ.అ. విస్తీర్ణం, మొదటి అంతస్తులో ఫ్లాట్ నం. 102 మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ (రోడ్ వైపు), **దక్షిణం:** పొరుగువారి ఫ్లాట్, **తూర్పు:** ఖాళీ, **పడమర:** కారిడార్ మరియు లిఫ్ట్.

రుణగ్రహీతకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ (8)లోని సబ్-రూల్ (6) క్రింద నోటీసుగా కూడా ఈ నోటీసు ఉంటుంది.

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు **తెలంగాణ గ్రామీణ బ్యాంక్,** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: **www.tgbhyd.in**లో ఏర్పాటు చేయబడిన లింక్ రిఫర్ చేయగలరు.

**గమనిక:** ఇ-వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌పోర్టల్ **https://bankauctions.in & www.foreclosureindia.com** ద్వారా నిర్వహించబడును.

**తేది: 15-11-2023** సం/-అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్